క్లుప్తంగా

యోగాతో మానసిక ఒత్తిడి దూరం



మాట్లాడుతున్న యోగా గురూజీ

కోరుట్ల రూరల్: యోగా సాధనతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని యోగా గురు రంజిత్ గురూజీ అన్నారు. మున్సిపల్ పరిధిలోని యోఖీన్‌పూర్‌లో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన యోగా శిక్షణా ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి వ్యాయమంతో పాటు యోగా సాధన చేస్తే మనిషి శారీరకంగా, మానసికంగా ఒత్తిడి లేకుండా ఉండగలుగుతారని అన్నారు. అనంతరం స్వేచ్ఛ, సాహిత్య, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రంజిత్ గురూజీని సన్మానించారు. కార్యక్రమంలో రాస భూమయ్య, కొక్కుల శ్రీనివాస్, అంబటి శంకర్, నగునూరు ప్రసాద్, అంబటి అర్జున్,రాజనర్సయ్య,తదితరులుపాల్గొన్నారు.


స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి



హోటల్ ప్రారంభిస్తున్న నిర్మల్ పీపీ రామకృష్ణ

ఇబ్రహీంపట్నం: ప్రతి వ్యక్తి స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని నిర్మల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుడ్ల రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని వేములకుర్తిలో మాజీ సర్పంచ్ బుడత సుదర్శన్‌కు చెందిన హోటల్‌ను ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఏదో ఒక ఉపాధి కోసం చిన్న చిన్న వ్యాపారం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ నాంపెల్లి వెంకటాద్రి, ఈజాపు రాజరెడ్డి, రాధరాపు దేవదాస్, బండమీది గంగాధర్, అక్కెనపెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పోస్టర్‌లో తాండ్య్రాల జీపీ కార్మికులు



పోస్టర్‌లో కార్మికులు

కథలాపూర్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన వాల్ పోస్టర్‌లో కథలాపూర్ మండలం తాండ్య్రాల గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు పనిచేస్తున్న ఫొటో ముద్రించారు. తాండ్య్రాలలో వర్కర్లు పారిశుధ్యం పనులు చేస్తుండగా తీసిన ఫొటో వాల్‌పోస్టర్‌లో ముద్రించడంపై సర్పంచ్ గడీల గంగప్రసాద్, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

పేదింటి అమ్మాయి పెళ్లికి అండగా గ్రామపెద్దలు

మల్లాపూర్ : పేదింటి అమ్మాయి వివాహానికి గ్రామపెద్దలు అండగా నిలిచారు. గురువారం మల్లాపూర్ మండలంలోని కొత్తదాంరాజుపల్లికి చెందిన నిరుపేద కుటుంబం ఇల్లెందుల రాజేశ్-లక్ష్మి కుమార్తె రాజేశ్వరి పెళ్లి సందర్భంగా గ్రామ పెద్దమనుషులు రూ.10,116 నగదును అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏలేటి లింగారెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మామిడాల రాకేశ్, కాచర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలపై ప్రచారం

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి రోజు ఒక కార్యక్రమం ఉన్నందునా గ్రామస్తులు కన్నుల పండువగా కార్యక్రమాలను విజయవంతం చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగంపెల్లి గంగాధర్, పంచాయతీ కార్యదర్శి రాణి, ఉపసర్పంచ్, నాయకులు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ అందజేత

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్‌లో క్రీడాకారులకు బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు వాలీబాల్ కిట్ గురువారం అందించారు. తన పుట్టినరోజు కానుకగా క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులు పోటీల్లో సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గట్ల అంజయ్య, జనార్దన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన పల్లెలు..



కోరుట్ల రూరల్: మండలంలోని సర్వరాజ్‌పల్లెలో మహిళలు గురువారం పోచమ్మకు బోనాలు సమర్పించారు. బోనాలను ఊరేగింపుగా తీసుకవెళ్లి పోచమ్మకు నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు దానవేణి సాయమ్మ, వంతడుపుల అంజయ్య, ఎంపీటీసీ చిట్నేని లత, దారిశెట్టి రాజేశ్, పాల్గొన్నారు.



మల్యాల: మండలంలోని రామన్నపేటలో గురువారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని, డప్పు, చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వెళ్లి, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం జలజ, మహిళలు పాల్గొన్నారు.



రాయికల్: మండలంలోని కుమ్మరిపల్లిలో గురువారం పోచమ్మ తల్లి బోనాలు చేశారు. మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకుని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రాధిక, సర్పంచ్ చింతలపల్లి స్వప్న, ఎంపీటీసీ దొంతి నాగరాజు, ఉపసర్పంచ్ బొంగు రాజు, వీడీసీ అధ్యక్షుడు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నిధులున్నా.. పనులు సున్నా



శిథిలావస్థలో ఉన్న మున్సిపల్ భవనం



అసంపూర్తిగా రాయికల్ మినీ ట్యాంక్‌బండ్ పనులు

- నత్తనడకన పట్టణ అభివృద్ధి పనులు
- పట్టించుకోని అధికారులు
- పనుల నాణ్యతపై స్థానికుల అనుమానం

రాయికల్: 'దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న' చందంగా మారింది రాయికల్ పట్టణ పరిస్థితి. అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనా పనుల జాడ కనిపించడం లేదు. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న రాయికల్ 2 ఆగస్టు 2018 లో మున్సిపల్‌గా అప్‌గ్రేడ్ అయింది. 2019లో పట్టణాభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది. మున్సిపల్‌లో మాత్రం అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. 207 పనులకు గాను రూ.25 కోట్లు మంజూరు చేశారు. ప్రస్తుతానికి 138 పనులను రూ.11.37 కోట్లతో పూర్తి చేశారు. 54 పనులు ప్రగతిలో ఉండగా, రూ.4.90 కోట్ల నిధులు మంజూరయ్యాయి. 15 పనులకు రూ.8.73 కోట్లతో మంజూరు కాగా, నేటి వరకు పనులు ప్రారంభం కాలేదు. నిధులు కేటాయించినప్పటికీ మున్సిపాలిటీలో మున్సిపల్ భవనం, పార్క్ ఏర్పాటు, ఓపెన్ జిమ్, కల్యాణ మండపం ఇంతవరకు ప్రారంభించ లేదు. సీసీరోడ్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వైకుంఠధామం, సంఘం బిల్డింగ్‌లు కొనసాగుతున్నాయి. కేవలం సెంట్రల్ లైటింగ్, ట్రాక్టర్, జేసీబీ, మరుగుదొడ్ల నిర్మాణం మాత్రమే పూర్తయ్యాయి. ప్రగతిలో ఉన్న పనులకు సైతం కాంట్రాక్టర్లు నాణ్యత లేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రగతిలో ఉన్న పనులను అధికారులు పర్యవేక్షించి నాణ్యతతో పూర్తి చేయించాలని, ఇంతవరకు ప్రారంభం కాని అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

రాయికల్ మున్సిపాలిటీ	
జనాభా :	20 వేలు
వార్డులు :	12
ఓటర్లు :	15 వేలు
గృహాలు :	5680

నోటీసులు జారీ చేస్తున్నాం



రాయికల్ పట్టణంలో సకాలంలో పనులను పూర్తి చేయని, పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేస్తున్నాం.ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ త్వరలో పూర్తయ్యేలా చర్యలు చేపడతాం.

– గంగుల సంతోష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్, రాయికల్

చకచకా.. తారురోడ్డు పనులు



మల్యాల: మల్యాల బ్లాక్ చౌరస్తా నుంచి తాటిపల్లి వరకు డబుల్ రోడ్డు తారు పనులు చకచకా సాగుతున్నాయి. డబుల్ రోడ్డును ఆక్రమణలకు గురికాకుండా, నూతనంగా వేసిన తారు రోడ్డును అభివృద్ధి పనులు, వ్యక్తిగత అవసరాల కోసం రోడ్డును తవ్వకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి



రైతులతో మాట్లాడుతున్న కల్వకుంట్ల సుజిత్ రావు

ఇబ్రహీంపట్నం: లారీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు పేరుకుపోతున్నాయని, వెంటనే లారీల కొరత తీర్చి తరలించాలని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. గురువారం మండలంలోని వేములకుర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లారీల కొరతతో రోజుల తరబడి ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రంలోని ఉంటున్నాయని, ధాన్యం అమ్మిన డబ్బులు రైతుల ఖాతాల్లోకి 20 రోజులైనా జమ కావడం లేదని రైతులు తెలిపారు. వెంటనే లారీల కొరత తీర్చాలని తహసీల్దార్ మహేశ్వర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. వెంటనే ధాన్యాన్ని తరలించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైండ్ల శ్రీకాంత్, టీపీసీసీ ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్త నారాయణ, ఉమ్మడి జిల్లా మత్స్య కార్మిక డైరెక్టర్ కల్లెడ గంగాధర్, మాజీ సర్పంచ్ సుదర్శన్, నాయకులు గంగాధర్, రాజేశ్, దేవదాస్, రమేశ్, సంపత్, రాకేశ్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

అపర భగీరథుడు సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

రాయికల్: అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలో రూ.34 లక్షలతో నిర్మించే పెద్ద చెరువు మత్తడి నిర్మాణం, రూ.20 లక్షలతో రాయికల్ వీరాపూర్ రోడ్డు సీసీరోడ్డు, రూ.20 లక్షలతో రాయికల్ నుంచి జగిత్యాలకు వెళ్లే దారిలో సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాళేశ్వరం ప్రాజెక్ట్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. చెరువుల్లో పూడికతీత, చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో లక్షలాది ఎకరాల భూములు సస్యశ్యామలమయ్యాయన్నారు. సీఎం కేసీఆర్ చొరవతో 14 గ్రామాలకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, చెర్లకొండాపూర్ సర్పంచ్ రాజ్యలక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్లు శ్రీధర్‌రెడ్డి, సాయికుమార్, అనిల్, శ్రీధర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, నాయకులు బాబా పాల్గొన్నారు.

ప్రతిష్టాపనోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

సారంగాపూర్: మండలంలోని నాగునూర్‌లో జరుగుతున్న హనుమాన్ ఆలయ విగ్రహ ప్రతిష్టాపనోత్సవాల్లో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాలను సందర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారి వెంట ఎంపీపీ కోల జమున, వైస్‌ఎంపిపి సొల్లు సురేందర్, సర్పంచ్‌లు దమ్మ గంగు, కాసుగంటి వెంకటరమణారావు, ఎంపీటీసీ మాలెపు విమల తదితరులు ఉన్నారు.

మండలంలోని లచ్చక్కపేటలో ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర నిర్వాహకుడు వెంకటరమణను ఎమ్మెల్యే అభినందించారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొండగట్టు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్‌లో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోని 60 కుల సంఘ భవనాల నిర్మాణానికి రెండు కోట్ల 36 లక్షల ఎస్డీఎఫ్ నిధుల ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశంలోని అన్ని రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ పూర్తి మెజారిటీతో తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేనేని స్వర్ణలత, జెడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సొసైటీ చైర్మన్లు మేనేని రాజనర్సింగరావు రవీందర్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన



పూజలు చేస్తున్న గ్రామస్తులు

కోరుట్ల రూరల్: మండలంలోని సర్వరాజ్‌పూర్‌లో గ్రామ దేవతల నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. గంగామాత, మహాలక్ష్మి,భీమన్న ఆలయాల్లో నూతనంగా విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సర్పంచులు దానవేణి సాయమ్మ, వనతడుపుల అంజయ్య, ఎంపీటీసీ చిట్నేని లత, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

30వ వార్డులో 'మన ఇంటికి మన సంజయన్న'

కోరుట్ల: పట్టణంలోని 30వ వార్డు కాల్వ గడ్డ ఏరియాలో గురువారం రాత్రి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మన ఇంటికి మన సంజయన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పవన్, బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

ధర్మపురి: రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ రాంచంద్రం అన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన రైతులు కొత్తగా పట్టా చేసుకుని పాస్‌బుక్ పొందని వారు రైతు బంధుకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం మోరపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని డప్పుల చప్పుళ్లతో ప్రధాన వీధుల గుండా వెళ్లి పెదమ్మతల్లి ఆలయంలో మొక్కులు చెల్లించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాంమోహన్, నాయకులు శేఖర్, భూమయ్య, చాంద్, పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం

కోరుట్ల: పది,ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను పట్టణంలోని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో గురువారం సత్కరించారు. పదో తరగతిలో పది జీపీఏ సాధించిన తోడేటి హాసిని, ఇంటర్ ఫస్టియర్‌లో లో రాష్ట్రస్థాయి 2వ ర్యాంకు సాధించిన పోతుగంటి మనస్విని, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 975 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన సంగెం గ్రామానికి చెందిన పోతుగంటి రష్మితను మెమొంటో, మెడల్,శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ సంబరాలు విడ్డూరం'

గొల్లపల్లి: రైతుల ఇబ్బందులు పట్టని బీఆర్‌ఎస్ పార్టీ సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని సామాజిక కార్యకర్త మోతె నరేశ్ అన్నారు. రైతు సమస్యలపై సైకిల్ యాత్ర చేపట్టిన నరేశ్ గొల్లపల్లి మండలంలోని చెందోళి, చిల్వకోడూర్, వెన్గుమట్ల తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను మోసగిస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకుని రైతులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవంలో రైతులు పాల్గొనాలి

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర అవతారణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3న ఇబ్రహీంపట్నం రైతు వేదిక వద్ద రైతు దినోత్సవ వేడుకల్లో రైతులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఎంపీపీ జాజాల భీమేశ్వరి తెలిపారు. రైతు దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సహపంక్తి భోజనం చేస్తారని రైతులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మల్లాపూర్: మండలంలోని పాతదాంరాజుపల్లిలో పెద్దమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠాపన ఉత్సవాలు, అభివృద్ధి కోసం బీజేపీ రాష్ట్ర నాయకుడు పూదరి నిషాంత్ కార్తికేయ గురువారం రూ.5 వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి

మల్లాపూర్: దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సిరిపూర్ సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ అన్నారు. గురువారం సిరిపూర్‌లో స్థానిక రామాలయం వద్ద గ్రామస్తులతో కలిసి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు అండగా అన్నపూర్ణ ట్రస్ట్

మల్లాపూర్: గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు అండగా శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ నిలుస్తుందని ఆ ట్రస్ట్ జిల్లా ఇన్‌చార్జి శ్రీకాంత్ అన్నారు. గురువారం మల్లాపూర్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలకు ఆయన రాగి సంకటి పానియాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పారిశుధ్య కార్మికులు, నిరుపేదల కోసం శ్రీ సత్యసాయి ట్రస్ట్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో జగదీష్, పంచాయతీ ఈవో భూమేశ్వర్, జగిత్యాల జిల్లా ఉపాధ్యాయ అధికార ప్రతినిధి దశరథరెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ ఎదులాపురం శంకర్, కారోబార్ ముద్దం శ్రవణ్‌కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'హలో రెడ్డి చలో కరీంనగర్' పోస్టర్ ఆవిష్కరణ

పెగడపల్లి: సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పెగడపల్లి మండలం నందగిరిలో గురువారం ఈ నెల 6న కరీంనగర్‌లో నిర్వహించే హలో రెడ్డి..చలో కరీంనగర్ పోస్టర్‌ను స్థానిక రెడ్డి సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన కేసీఆర్ నేటికి నెరవేర్చడం లేదన్నారు. దీనిపై అందరూ ఐక్యమత్యంగా పోరాటం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీవీఆర్ ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నందగిరి రెడ్డి సంఘం అధ్యక్షుడు నరెడ్డి రాజిరెడ్డి, రెడ్డి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి జాతర

కథలాపూర్: బీమారం మండలకేంద్రంలో వేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయని గ్రామస్తులు తెలిపారు. శనివారం స్వామివారి కల్యాణం, మహా అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు. ఈనెల 4న రథోత్సవం ఉంటుందని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

నేడు ఇబ్రహీంపట్నంలో మినీ స్టేడియం ప్రారంభం

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో ధర్మసాగర్ కాలనీ డబుల్ బెడ్‌రూం ఇళ్ల పక్కన నిర్మించిన మినీ స్టేడియంను, సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభిస్తారని క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ గురువారం తెలిపారు. మండలంలోని క్రీడాకారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.